ఓనమ్ వేడుకలు



రాయదుర్గం: నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో శుక్రవారం ఓనమ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఆస్పత్రి వైద్య బృందం, ఉద్యోగులు కేరళ దుస్తులు ధరించి వేడుకలు చేసుకున్నారు.

రక్తదాన శిబిరం



పటాన్‌చెరు: మిలాద్ ఉన్ నబిని పురస్కరించుకొని..ఇస్నాపూర్ మున్సిపాలిటీలో..మేరా ఇండియా సోషల్ సర్వీస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, మల్లారెడ్డి, శోభాకృష్ణారెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్, మేరాజ్‌ఖాన్ పాల్గొన్నారు.

భెల్ కార్మిక నేత కన్నుమూత



ఎల్లయ్య

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీహెచ్‌ఈఎల్ కార్మిక నేత, తెలంగాణ ఉద్యమకారుడు జి.ఎల్లయ్య (84) శుక్రవారం కృష్ణారెడ్డిపేటలోని తన నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. మెదక్ జిల్లా అక్కన్నపేటకు చెందిన ఎల్లయ్య.. 1967లో బీహెచ్ఈఎల్ పరిశ్రమలో ఎలక్ట్రీషియన్‌గా చేరారు. ఐఎన్‌టీయూసీ తరఫున కార్మిక సంఘం ఎన్నికల్లో 9 సార్లు విజయం సాధించారు. ఎల్లయ్య అంత్యక్రియలు శనివారం రామచంద్రాపురం శ్మశానవాటికలో నిర్వహించనున్నారు. ఎల్లయ్య మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు వేర్వేరు ప్రకటనల్లో సంతాపం ప్రకటించారు.

నవరాత్రోత్సవాలు.. లడ్డూల వేలం

శేరిలింగంపల్లిజోన్ బృందం: గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో పలుచోట్ల ప్రతిష్టించిన గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు గణేషులను దర్శించుకున్నారు. నేతాజీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ గణనాథుడి లడ్డూ వేలం పాటలో గుంటి యాదగిరి సాగర్ రూ.2.10 లక్షలకు పాడుకున్నారు. అలాగే రెండవ లడ్డూను దయాకర్‌సాగర్ రూ.1.08 లక్షలకు పొందారు. కాగా కొన్నిచోట్ల గణేశ్‌లు నిమజ్జనాలకు తరలారు.



మధురానగర్‌లో..



మాదాపూర్‌లో గణేశుని పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



మాదాపూర్‌లో.. బీజేపీ సీనియర్ నాయకుడు రాధాకృష్ణయాదవ్



నేతాజీనగర్ లడ్డూను పొందిన దయాకర్‌సాగర్



రాయదుర్గంలో.. మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌ను సత్కరించిన నిర్వాహకులు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చందానగర్: చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. జూలై 26వ తేదీ లింగంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం నంబర్ 1 వద్ద గుర్తు తెలియని వ్యక్తి (70) కింద పడిపోయాడని వాహనదారులు చందానగర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ మేరకు చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

భవిష్యత్ నిర్దేశకులు ఉపాధ్యాయులు



కొండాపూర్‌లోని సంస్కృతి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

రాయదుర్గం: భవిష్యత్ నిర్దేశకుడు ఉపాధ్యాయుడే అని 'ఎస్కీ' డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా క్యాంపస్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు ఫ్యాకల్టీ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కళాశాల డిప్యూటీ చీఫ్ డాక్టర్ పి రాజారావు, కొండలరావు, రాజశేఖర్‌రెడ్డి, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ గిరిధర్‌లను సత్కరించారు.

కొండాపూర్ సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్‌లో..
సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్‌లో..జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో టీఎన్‌జీఓ జేఏసీ చైర్మన్ జగదీష్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో సరైన విద్య లభించకపోవడం వల్ల ప్రైవేట్ విద్యకు ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ఈ విధానంలో మార్పు రావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మంగళారపు లక్ష్మణ్, డైరెక్టర్ భవాని ఆకుల, ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్, సుబ్బలక్ష్మి, జయంతి, పూర్ణచందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ వినతి



రాయదుర్గం: కొండాపూర్ డివిజన్ శ్రీరామ్‌నగర్ కాలనీ ఏబ్లాక్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు ఎమ్మెల్యే గాంధీని కోరారు. శుక్రవారం ఆయనను కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. శ్రీరామ్‌నగర్ ఏబ్లాక్‌లో అసంపూర్తి రోడ్లను పూర్తి చేయాలని, మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలో పర్యటిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శివకుమార్, సభ్యులు రమణ, ప్రసాద్ రావు, మల్లేష్, పులయ్య, శ్రీనివాస్, ఈశ్వరయ్య, రత్నరాజు పాల్గొన్నారు.

ఏకలవ్య ఎడ్యుకేషనల్ ఓటీటీ ప్లాట్‌ఫాం ప్రారంభం

మాదాపూర్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. మాదాపూర్‌లోని ఆవాస హోటల్‌లో శుక్రవారం టీచర్స్ డే సందర్భంగా భారతదేశపు మొదటి ఎడ్యుకేషనల్ ఓటీటీ ఏకలవ్యని చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ విధానంలో మరింత సమాచారం, సులువైన బోధనలు చేసే విధంగా రూపొందించాలన్నారు. ఏకలవ్య డైరెక్టర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో విద్యలోని యాక్సెసిబిలిటీ సమస్యలు, లెర్నింగ్ గ్యాప్‌లను పరిష్కరించడమే దీని లక్ష్యమన్నారు. అగ్రశ్రేణి అకాడమిక్ మేధావులను ఎంపిక చేశామన్నారు. రీసెర్చ్, పాఠ్య స్క్రిప్టింగ్, మల్టీస్టేజ్ ఎడిటింగ్, విద్యార్థి ఎంగేజ్‌మెంట్, చెక్‌పాయింట్లు, హైఎండ్ యానిమేషన్ ఉండేలా రూపొందించబడుతుందన్నారు. కార్యక్రమంలో సీటీఓ కమాండర్ అనుమండ్ల నటరాజు, సినిమా డైరెక్టర్ అజయ్‌కుమార్ కొండపర్తి, డైరెక్టర్ నాగేశ్ పెండెం, ఏకలవ్య సహవ్యవస్థాపకుడు అనిల్‌దీపక్, ఏకలవ్య చైర్మన్ సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



నానక్‌రాంగూడలో బీజేపీ కార్యాలయంలో పాలాభిషేకం చేసిన కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, పార్టీ నాయకులు

మాదాపూర్: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నది నరేంద్రమోడీ ప్రభుత్వమని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్ తెలిపారు. జీఎస్టీని తగ్గించిన నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణయాదవ్, డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డితో కలసి శుక్రవారం మాదాపూర్‌లోని సైబర్‌టవర్స్ వద్ద ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకపై 5శాతం, 18శాతం రెండు రకాల జీఎస్టీలు మాత్రమే ఉండనున్నాయన్నారు. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌లకు ఇంతకుముందు ఉన్న 18శాతం జీఎస్టీని పూర్తిగా తీసివేశారన్నారు. కార్యక్రమంలో అంజనేయులు సాగర్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణగౌడ్, బాలు నాయక్, మహేందర్, శివయాదవ్, నవీన్‌రెడ్డి, సాయి, శీనునాయక్, కిరణ్‌రెడ్డి, భారతి, బాలమ్మ, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల్లో సంతోషం..
రాయదుర్గం: జీఎస్టీ తగ్గింపుతో అన్ని వర్గాలలో సంతోషం వ్యక్తం అవుతోందని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి అన్నారు. నానక్‌రాంగూడలోని బీజేపీ డివిజన్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు శివాసింగ్ అధ్యక్షతన శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

సమగ్ర అభివృద్ధే లక్ష్యం

కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

రాయదుర్గం: ప్రతి బస్తీ, కాలనీల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి స్పష్టం చేశారు. నానక్‌రాంగూడలో రూ.42 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. గచ్చిబౌలి డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శివాసింగ్, నాయకులు హన్మంతునాయక్, బబ్లూసింగ్, గోపాల్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధిపై సమీక్ష
గచ్చిబౌలి డివిజన్‌లోని పలు అభివృద్ధి పనులు, సమస్యలపై గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శిరీషతో సమావేశమై సమీక్షించారు. డివిజన్‌లో పలు సమస్యలు నెలకొన్నాయని, కొనసాగుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలని, కొత్త వాటిని ప్రారంభించాలని ఆయన సూచించారు. పెండింగ్ పనులు చేపట్టేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ రషీద్, జిల్లా గిరిజనమోర్చా అధ్యక్షుడు హన్మంతునాయక్ పాల్గొన్నారు.



నానక్‌రాంగూడలో రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి